



స్వస్థత శాలలో ఆరాధన



ప్రపంచ ప్రార్థనా దినమందు సువార్త కవాతులో రవికుమార్‌గారు



వీధి సువార్త చేస్తున్న రవికుమార్‌గారు



క్రిస్మస్ వేడుకకు హాజరైన జనసందోహం



సువార్త దండయాత్రలో రవికుమార్‌గారి బృందం



క్రిస్మస్ వేడుకకు హాజరైన జనసందోహానికి మహా విందు



కుంచనపల్లి శాలలో క్రిక్కిరిసిపోయిన భక్తజనం

# ఛలో జీసస్



డా|| పి. విల్సన్
విజయవాడ

నేటి లోకం చలో లోకం. హలో హలో, చలో చలో అంటూ ఉద్యమాలే ఊపిరిగా, తిరుగు బాట్లు దినచర్యగా ఆంధోళనలు చేస్తూ హడావిడిగా జీవిస్తున్న కాలం. అధికారం కోసం, సింహాసనాల కోసం, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా అమాయక ప్రజల ప్రాణాలతో నాయకులు చెలగాటమాడుతున్న కాలం. నాయకులు మాయకులై అమాయక ప్రజల ప్రాణాలను మార్కెట్ చేసి కొనుకొంటున్న రోజులు. ధర్నాలు, దౌర్జాన్యాలు, దహనాలు, దమన నీతి రాజ్యం మేలుతోంది. రోజువారి కూలీలకు రోజు గడవడం కష్టంగా ఉంది. వ్యాపారస్తులకు దినదినగండం నూరేళ్ళు ఆయుష్షుగా ఉంది. పిల్లలకు చదువులు లేవు, ధరకు అదుపు లేదు. ప్రాంతీయ బేధాలతో పగలు చెలరేగుతున్నాయి. పట్టణాలు తగలబడుతున్నాయి. ప్రభుత్వాలు నిస్సహాయంగా చేతులెత్తుతున్నాయి. అనేక రకాల సమస్యలతో ఇటు ప్రజలు, అటు ప్రభుత్వాలు అతలాకుతలం అయిపోతున్నాయి.

ఈ నేపథ్యంలో పరిష్కారం కావాలి. అందుకు ఏదైనా ఒక చిరునామా కావాలి. లోకంలో సమస్యల చిరునామాలు ఉన్నాయి గాని సమస్యల పరిష్కారం చిరునామాలు లేవనిపిస్తోంది. అందుచేత ఈ లోకం సమస్యల సుడిగుండం, సతమతాల అగ్ని గుండంగా మారింది. తప్పించే నాధుడెవరు? కాపాడే వ్యక్తి ఎవరు? ఆ వ్యక్తి కోసం, ఆశక్తి కోసం లోకం వేల కళ్ళుతో ఎదురు చూస్తోంది. వేలాది సంవత్సరాలుగా వేచి ఉంటోంది.

సమస్య ఏదైనా, సమస్య ఎవరిదైనా పరిష్కారం బైబిల్లో ఉంది అనే మాట నిర్వివాదాంశం. సమస్యలో వచ్చిన వారిని సంతోషంతో పంపించ గలదు దైవగ్రంథమైన బైబిల్. అందుచేత బైబిల్ ఆశ్రయంలో, బైబిల్ ఆశ్రమంలో పరిష్కారముంది.

లూకా 6:66-69 వచనాలలో "అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వేనుక తీసి మరి ఎన్నడునూ ఆయనను వెంబడింపలేదు. కాబట్టి యేసు - మీరు కూడ వెళ్ళిపోవలెనని యున్నారా? అని పండ్రెండు మందిని అడుగగా, సీమోను పేతురు. ప్రభువా యెవని యొద్దకు వెళ్ళుదుము? నీవే నిత్య జీవపు మాటలు గల వాడవు, నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగియున్నామని ఆయనతో చెప్పెను".

"ప్రభువా యెవని యొద్దకు వెళ్ళుదుము అని పేతురు ప్రభువుతో అంటున్నాడు. అనగా మేము వెళ్ళడానికి మీరు తప్ప వేరొకరు లేరు అని పేతురు అభిప్రాయం. వెళ్ళడానికి మీరే మా చిరునామా మీ వద్దకే వస్తాము. అంటే మన టైటిల్ ప్రకారం "చలో జీజస్" అని అర్థం.

మత్తయి 11:28లో నా యొద్దకు రండి అంటున్నాడు. నా యొద్దకు వచ్చు వానిని ఎంత మాత్రము త్రోసి వేయను అంటున్నాడు ప్రభువు. మత్తయి 8:2లో "ఒక కుష్ఠ రోగి వచ్చి ఆయనకు మ్రొక్కి" అని వ్రాయబడి ఉంది. ఒక కుష్ఠరోగికి తెలిసింది "చలో జీజస్" అని ప్రభువు వద్దకు వచ్చాడు ప్రయోజనం పొంది వెళ్ళాడు.

ప్రభువు వద్దకు వస్తే లభించే రెండు ప్రధాన ప్రయోజనాలు మత్తయి 6:68లో ప్రస్తావించబడింది. 1. నిత్యజీవపు మాటలు 2. దేవుని పరిశుద్ధత ప్రభువు మాటలలో నిత్యం జీవం ఉన్నది. ప్రభువులో పరిశుద్ధత ఉన్నది. అందుచేతనే యోహాను 5:24లో "నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచు వాడు నిత్య జీవము గలవాడు అని వ్రాయబడి ఉంది.

అనగా నిత్య జీవానికి నిజమైన చిరునామా ప్రభువైన యేసుక్రీస్తు. నిత్య జీవాన్వేషణలో ఒక వ్యక్తి ఆశ్రయించవలసినది యేసుక్రీస్తును మాత్రమే. అందుకే పేతురు అంటున్నాడు ప్రభువా ఎవని యొద్దకు వెళ్ళుదుము నీవే నిత్య జీవపు మాటలు గలవాడవు. అనగా పేతురు మనకు ఇచ్చే పిలుపు "చలో జీజస్" అని.

కాబట్టి యేసుక్రీస్తు మూర్తీభవించిన నిత్యజీవం ఆశ్రయించి నిరాశ చెందిన వారు యావత్ ప్రపంచంలో ఒక్కరు కూడ ఉండడానికి అవకాశము లేదు. ఈయనే నిత్య జీవప్రధాయిని అంచేతనే లూకా 23:4లో సిలువ మీద ఉన్న దొంగలలో కుడివైపున ఉన్న వానితో ప్రభువు చెప్పిన మాట "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు" చెరసాల తన నేరాలకు తగినది కాగా, ప్రభువు ఇతనికి పరదైసు ప్రసాదించాడు. ఇది ఆయన మాటలోని నిత్యజీవం. దొంగే కాని ప్రభువును ఆశ్రయించి ఆయన పునరుత్థానంను విశ్వసించాడు. ఆయన మరణించి తిరిగి లేచి రాజ్యముతో వస్తాడు అని విశ్వసించాడు. ఇతడు ప్రభువు పరిచర్యలో నిత్య జీవం పొందిన చివరి వ్యక్తి గనుక ఇతని నుండి కూడ వినబడుతున్న పరోక్ష పిలుపు "చలో జీజస్".

ప్రభువు వద్ద లభించే రెండవ ప్రయోజనం 'దేవుని పరిశుద్ధత' దేవుని ప్రాథమిక, ప్రధాన, ప్రాముఖ్య లక్షణం 'పరిశుద్ధత' మానవుడు పరిశుద్ధ రహితుడు, పాపాత్ముడు. పాపాన్ని బట్టి శిక్షకు తగినవాడు, అగ్నికి ఆహుతి కావలసినవాడు. యేసుక్రీస్తు పరలోకం నుండి దిగి వచ్చిన దేవుని పరిశుద్ధత. ప్రపంచంలో భౌతిక దేహంలో జీవించి పాపము అంటని జీవితాన్ని జీవించిన ఏకైక వ్యక్తి యేసుక్రీస్తు మాత్రమే. హెబ్రీ 7:26లో "పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడను, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్న వాడును ఆకాశ మండలము కంటే మిక్కిలి హెచ్చయిన వాడునైన యిట్టి ప్రధాన యాజకుడు మనకు తగినవాడు" అని పౌలు వ్రాస్తున్నాడు. అనగా పరిశుద్ధతకు తగినవాడు ఆయనే.

అందుచేతనే పేతురు ప్రభువుతో అంటున్నాడు ప్రభువా! యెవని యొద్దకు వెళ్ళుదుము? నీవు తప్ప వేరొకరు లేరు అని పేతురు భావన. ఔను! యేసుక్రీస్తు ప్రత్యామ్నాయము లేనివాడు. బియ్యానికి బదులు రొట్టె కావచ్చు. పలావుకు బదులు పచ్చడి కావచ్చు. కారుకు బదులు కాలినడక కావచ్చు గాని యేసుకు బదులు లేదు. అందుచేత భ్రమలు వీడి చేరవలసింది యేసుక్రీస్తును. నీవు పొందగలవు నిత్య జీవం, పరిశుద్ధత మరి ఆలస్యం ఎందుకు "చలో జీజస్" పాఠకులందరినీ ప్రభువు సమృద్ధిగా దీవించును గాక!



# సువార్త సత్యాన్ని వ్యక్తం చేయడం ఎలా?

"సహోదరులారా, నేను మీ యొద్దకు వచ్చినపుడు వాక్చాతుర్యముతో గాని, జ్ఞానాతిశయంతో గాని దేవుని మర్మమును మీకు ప్రకటించుచు వచ్చిన వాడను కాను" (1 కొరింథీ 2:1).

**డా॥ బి. రవి కుమార్**

మానవుని అవగాహనా ధోరణిలో ఖండించదగిన రెండు తప్పిదాలు ఉన్నాయి. ఒకటి తన మౌలిక అక్కరలు తీర్చుకునేందుకు నిరాధారమైన విధానాన్ని అవలంభించడం సర్వ సాధారణమై పోయింది. రెండవది క్రైస్తవ విశ్వాసి తనకున్న ఇబ్బందులు తొలగించుకునేందుకు తనకున్న జ్ఞానాన్ని వినియోగించడం, అలాకాక, విశ్వాసి పై నుండి దైవ జ్ఞానాన్ని కోరవలసి ఉన్నాడు. కొరింథీ 2:1 ప్రకారం 'వాక్చాతుర్యం' అనే నైపుణ్యాన్ని కొట్టి వేయాలని కాదు నా ఉద్దేశ్యం. వాటి పరిధిలో అవి అవసరమైనవే. అయితే మనం కొన్ని ప్రదేశాల్లో సువార్త ప్రకటింపబద్ధులమై యున్నాము. ఒక వ్యక్తి విశ్వాసిగా మారేందుకు అతడు తనకున్న జ్ఞానాన్ని త్యజింపనక్కరలేదు. మానవ ఆలోచనా సరళి వాటి పరిధిలో ఉపయోగార్థమైనదే. అయితే ఆ ఆలోచనలకు అవధులున్నాయని సువార్త మనకు బోధిస్తుంది. ఈ మానవ పరిజ్ఞానం, ప్రపంచ పరిమాణం, మానవుని ఆత్మ, మానవ భవిష్యత్తు, మరణం, మానవుని పాపం – నివారణోపాయం అనే జటిలమైన అంశాల వద్దకు వచ్చే సరికి మానవ పరిజ్ఞానం ఇచ్చే సమాధానం "ఏమో" అని.

పౌలు నిరాధారమైన వాగ్వివాదం చేసేవాడు కాదు. అతడు ఎప్పుడు సువార్త చెప్పినా చారిత్రాత్మక వ్యక్తి యేసుక్రీస్తును ప్రస్తావించకుండా చెప్పలేదు. ఆలోచనా పరులైన మనుష్యులు. ఆయన మృతులలో నుండి లేచెను అని నమ్ముట తప్ప ఏమి చేయగలరు. ఆయన మృతులలో నుండి లేచెను గనుక మనము ఆయనను విశ్వసించవలసిన వారమై యున్నాము. మన జ్ఞానము మనకు చెప్పలేని సంగతులు ఆయన పునరుత్థానము ద్వారా మనకు గ్రాహ్యములైనవి.

1 కొరింథీ 15వ అధ్యాయంలో పౌలు ప్రస్తావించిన సంగతులు అవే. చారిత్రక సత్యమైన యేసుక్రీస్తు పునరుత్థానం ఇందులో ప్రస్తావించబడినది. ఇది మానవ ఇంగిత జ్ఞానంతో వ్రాసిన అధ్యాయం కాదు. మరియు ఇది కొరింథిలోని విశ్వాసులనుద్దేశించి వ్రాయబడినది.

తనకున్న ఉన్నతమైన అవగాహన నైపుణ్యంతో ప్రజల మీదకు వదలాలని కాదు పౌలు ఉద్దేశం. పైగా పౌలు తన ఉపదేశాన్ని తాను క్రితం బోధించిన వారికి, వారి పరిస్థితులకు అనుగుణంగా చేశాడు. కాబట్టి జ్ఞానాతిశయంతో మీ వద్దకు వచ్చినవాడను కాను అని పౌలు అనడానికి కారణం తనకు తెలిసిన సత్యాన్ని ఉపన్యాస ధోరణిలో అలంకార ప్రాయంగా కాక సూత్రప్రాయంగా వారికి బోధించాలని పౌలు ఆలోచన, సువార్తలో లోతైన సత్యాలు, ఉన్నతమైన భావాలు ఉన్నప్పటికి, సువార్త సత్యాన్ని చెప్పడానికి విపరీతమైన నైపుణ్యంతో కూడిన ఉపన్యాస ధోరణి అక్కరలేదని పౌలు భావం.

ఇక్కడ పౌలు ఉద్దేశం, ఎంతటి వాగ్ధాటితో సువార్త ప్రకటించినప్పటికి, పాపిని ఆకర్షించి, రక్షించేది సిలువ వేయబడిన యేసుక్రీస్తు ఆయన మరణ పునరుత్థాన సందేశ మాత్రమే అని 1 కొరింథీ 2:1లో పౌలు "వాక్చాతుర్యముతో ..... వచ్చినవాడను కాను అని అన్నపుడు తాను భాషా స్వేచ్ఛకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని భావించేందుకు అవకాశం ఉంది. కాని, పౌలు ఉద్దేశం అది కాదు అని గ్రహించగలము. పై మాట గ్రీకు పదప్రయోగంలో 'అధికారము' అని చెప్పబడింది. ఈ తరహా మాటలు 1 తిమోతి 2:2, రోమా 13:1, ఫిలిప్పీ 2:3, 3:8, 4:7 మరియు 1 పేతురు 2:13లో కూడ వినియోగించబడింది. సిలువ వేయబడిన యేసుక్రీస్తును గూర్చిన సువార్త అధికారముతో కూడినదని పౌలు భావము.

పౌలు స్వతహా మంచి వక్త, అనర్గళ వాగ్ధాటి గలవాడు. స్వాభావికమైన సామర్థ్యాలు దేవుని సేవలో రెండవ అవకాశంగా మాత్రమే ఉండాలని పౌలు కొరింథీ సంఘాన్ని ఒప్పింపజేస్తున్నాడు. "మన పాపముల కొరకు యేసుక్రీస్తు శిలువ వేయబడినాడు" అనే సువార్త అధికారం ముందు మనకున్న ఏ అధికార పైర్వక నైపుణ్యం పనికిరానిది అని పౌలు తెలియజేస్తున్నాడు. మనకున్న ఏ సామర్థ్యమైనా దేవుడు మనకున్న ఇచ్చాడు అనే సంకల్పంతో ఆయనకు మహిమార్థంగా మనం వినియోగించాలి నీవు ఒక వైద్యునివి కావచ్చు. నీకున్న వైద్య నైపుణ్యం అవసరమైనదే, అయితే

స్వస్థత ఇచ్చేది దేవుడు మాత్రమే అని గ్రహించాలి. "స్వస్థపరచు యెహోవాను నేనే" అని నిర్గమ 15:26లో వ్రాయబడింది. కీర్తనలు 103:2,3లో "నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు. నీ సంకటము (రోగము) లన్నిటిని కుదుర్చువాడు" అని వ్రాయబడింది. అంచేత వైద్యుడు తన వైద్యపరిజ్ఞానాన్ని వినియోగించకూడదు అని భావం కాదు. వైద్యం చేయాలి అయితే మొదట దేవుడు, వైద్యం రెండవది అని గమనించాలి.

దేవుని సేవ విషయంలో కూడ ఇంతే. బోధకుడు తన సామర్థ్యాలు వినియోగించుకోవాలి. అయితే సామర్థ్యం వలన కాదు సరియైన సువార్త ప్రకటన ద్వారా ఆత్మలు రక్షింపబడగలవు అని గ్రహించాలి. సామర్థ్య ప్రదర్శన వల్ల ఉపన్యాసం వినసొంపుగా ఉంటుంది. కాని జీవితాలు మార్చబడవు. జనాకర్షణ పొందవచ్చు గాని ఆత్మలను ఆకర్షించలేము. లూథర్ అప్లే చెప్పినట్లు, 'ఆహా' అని మెచ్చుకొనే ప్రసంగాల కంటె అంతరంగంలో కార్యం చేసే సందేశాలు కావాలి. నేటి క్రైస్తవ సంఘ ప్రసంగ పీఠాలకు కావలసింది వాక్చాతుర్య ప్రమాదం నుండి రక్షణ అనే ఈ మాట ఎంతైనా వాస్తవం.

నేటి అనే యువ బోధకులు అధిక ప్రసంగం అనే శాపం క్రింద ఉన్నట్లు గమనించగలం. ఇది కూడ ఒక పతనావస్థే అర్థం లేని వ్యర్థమైన బోధలతో నేటి క్రైస్తవ సంఘ ప్రసంగ పీఠాలు మారు మ్రోగిపోతున్నాయి. అయ్యో! ఎంత విచారం.

పౌలు పోలి బోధించే వారిగా ఉండులాగున దైవ సహాయం మనకు లభించు గాక!

# రొదే

ప్రభువు నందు ప్రియ యౌవన బిడ్డలకు, మన ప్రభువైన యేసుక్రీస్తు నామంలో శుభాభివందనములు. ప్రభు కృపను బట్టి మీరు ప్రభువులో స్థిరంగా ఉండి, ఆత్మీయతలో అభివృద్ధి చెందుతూ ఉన్నారని, ఉండాలని కోరి ప్రార్థించుచున్నాము.

గడిచిన సంచికలలో కొంతమంది యౌవనస్తుల గురించి తెలుసుకున్నాం. ఈ పత్రికలో ఒక యౌవన బిడ్డ లేదా చిన్నది గురించి తెలుసుకుందాం. మనం దేవునిలో ఉండటం ముఖ్యం. ఆయన వలే జీవించడం మరీ ముఖ్యం. యేసుక్రీస్తు ప్రభువు వారిని మన సొంత రక్షకునిగా అంగీకరించిన చాలా మంది అది చాలా మంచి కార్యములు. దేవుని బిడ్డలు అలాగే ఉండాలి. కాని క్రియలలో కూడా దేవుని కనపర్చగలగాలి. మనం ఏమి మాట్లాడిన, ఏమి చేసిన విశ్వాస సహితముగా ఉండాలి. క్రియలు లేని విశ్వాసము మృతము (యాకోబు 2:26). మనం ఎంత విశ్వాసులమైనా మన క్రియలలో పరిస్థితులలోను విశ్వాసమును చూపించాలి. ఎంత మందికి నా ప్రార్థన దేవుడు విన్నాడో లేదో అనే అనుమానం. నా భవిష్యత్ ఎలా ఉంటుందో? దేవుడు నాకు సహాయం చేస్తారో లేదో అని సంశయం. ప్రార్థన చేస్తూనే ఉంటారు. ఉపవాసం ఉంటారు. దేవుని గొప్ప కార్యముల కొరకు కనిపెడుతూనే ఉంటారు. అయినా ఎక్కడో అల్ప విశ్వాసం. అస్సలు నేనంటే దేవునికి ఇష్టమనే, ఆయన నా కార్యమును ఆయన చేస్తారా అనే భయం.

దేవుని బిడ్డా! మనం ఏది అడిగినను మన యేసయ్య తప్పక మన మనవిని ఆలకించి, జవాబిస్తారు. "నా యందు మీరును, మీయందు నా మాటలును నిలిచి యుండిన యెడల, మీకేది యిష్టమో అడగండి. అది మీకు అనుగ్రహింపబడును" యోహాను 15:7. ప్రభు చెబుతున్నారు. ఆయన మాటలు ఉపదేశములు, వాక్యము జీవితం, మాదిరి మనలో ఉన్నారు. మన అవసరతలన్నీ ఆయన తీరుస్తారు. మన ప్రార్థన ఆయన అంగీకరించి జవాబు ఇస్తారు. అయితే మనం అడుగుచున్న వాటినెల్ల పొంది యున్నామని విశ్వసించాలి. ఇదే దేవుని బిడ్డల యొక్క (నమ్మకం) విశ్వాసం. హెబ్రీ 11:1లో విశ్వాసమనది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది". అనగా వేటిని అడుగుచున్నామో అది ఏ సందేహం లేకుండా దేవుని చిత్తమైనవి అయితే తప్పక పొందుకుంటా అని అర్థం.

ఈ రొదే అనే చిన్నది ఒక ప్రార్థన గుంపులో ఉన్నది. పేతురును చెఱసాలలో బంధించినప్పుడు (అపో.కా. 12:5-16) సంఘం అతని విడుదల కొరకు అత్యాశక్తితో ప్రార్థించారు. అలాగే మార్కు తల్లియైన మరియ ఇంటిలో కూడా కొందరు పేతురు గారి విడుదల కొరకు ప్రార్థిస్తున్న అద్భుతంగా దేవుడు ఆయన దూతలను పంపించి పేతురును చెఱసాల నుండి విడిపింప జేసినారు. పేతురు ఆలోచించుకుంటూ ఈ ప్రార్థనా గుంపుగల ఇంటికి వచ్చి తలుపు తట్టా వెంటనే ఈ చిన్నదియైన రొదే ఆయన స్వరమును గుర్తుపట్టి పేతురు తలుపు దగ్గర నిలుచు అని అక్కడ ఉన్నవారితో సంతోషంగా చెప్పగానే, వాళ్ళు రొదేను పిచ్చి దానివి అన్నారు. ఎందుకంటే ప్రార్థించారు కాని వాళ్ళు అపనమ్మకం కలిగి ఉన్నారు. భయంకరమైన వారి చేతులలో బంధీగా ఉన్న పేతురు అంత సునాయసంగా విడుదల పర్చడతాడా? నీకేమైనా పిచ్చిపట్టిందా? ఈ సమయంలో పేతురు వస్తాడా? అంటున్నారు. పేతురు రావాలని, విడుదల పర్చబడాలని వారి ఆశ ప్రార్థన కాని నిరీక్షణ, విశ్వాసం లేదు. కాని రొదే వెంటనే సంతోషంతో ప్రభువు మనం ఏక కంఠంతో బ్రతిమాడి అడిగాము. వెంటనే ఆయన మనకు జవాబు ఇచ్చి పేతురును విడుదల పర్చారు అని సాక్ష్యమిచ్చింది. ఆ బిడ్డకు ఉన్న విశ్వాసం అక్కడున్న వారిలో లేకపోయింది. రొదే అంటే గులాబీల గుచ్ఛం అని అర్థం.

ప్రియ యౌవన బిడ్డలారా! దేవునిలో మనం యదార్థంగా ఉంటే యోగ్యమై వాటి కొరకు మనం నిరీక్షిస్తుంటే తప్పక ఆ వాటిని త్వరలోనే పొందుకో గలుగుతాం. "ప్రతి దానికి సమయం కలదు" (ప్రసంగి 3:1). "కాలములను సమయములను ఆయన తండ్రి తన తన స్వాధీనమందుకాని యున్నాడు. వాటిని తెలిసికొనుట మీ పని కాదు" (అపో.కా. 1:7). తగిన కాలములో ఆయన మనకిస్తారు. తొందర పడవద్దు. తొందరపడి చాలా మంది దేవుని ఆశీర్వాదాలు పోగొట్టుకొన్నారు. ఉదా : లోతు భార్య, లోతు కుమార్తెలు, యజెబెలు, సౌలు రాజు, సంసోను, ఓర్పు మొదలగువారు. దేవుని సొంత సమయాన్ని సమర్పించుకొని ఎంతో దీవించబడినవారు ఉన్నారు. ఉదా : అబ్రహాము, యాకోబు, రాహాబు, షద్రక్, మేషక్, అబెద్నెగో, దానియేలు మొదలగు వారున్నారు. దేవుని బిడ్డలారా మీ జీవితంను యేసయ్యకు అప్పగించుకొని, దేవుని ప్రణాళిక కొరకు ఎదురు చూస్తూ ప్రార్థనలో ఓపికతో కనిపెడితే రొదే అందరిలో విశ్వాసిగా ఘనమైన బిడ్డగా ఎంచబడింది. అట్టి కృప ఈ భాగమున చదివిన బిడ్డలందరికి ప్రభువారు దయచేయును గాక!

# సంవత్సరాది ఏది?

## నూతన సంవత్సరం జనవరి 1 అని బైబిల్లో వ్రాయబడి ఉందా?




**ఏ. శ్యామ్‌బాబు**
విజయవాడ


ప్రభువు నందు
ప్రియ పాఠకులకు
క్రిస్మస్ మరియు నూతన సంవత్సర
శుభాకాంక్షలు

ప్రియులారా! మొదటి సం॥ము ఫలానిదని, నెలల్లో మొదటి నెల జనవరి అని, వారాల్లో మొదటిది ఆదివారమని ఎవరు చెప్పారు? ఇవి బైబిల్లో వ్రాయబడి ఉన్నాయా? "అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను" అని (ఆది 1:5,8,13,19,23,31) మాత్రమే వ్రాయబడి ఉంది కదా! మరి ఇవన్నీ ఎలా వచ్చాయి? ఎప్పుడొచ్చాయి? అసలు కాలం ఎలా ఎప్పుడు విభజింపబడింది? రోజులు, నెలలు లెక్క ఎవరు లెక్క గట్టారు? వీటిని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇవన్నీ దేవుడు చెప్పినవి కాదు. పరిశుద్ధ గ్రంథంలో ఆధారాలే లేవు. వీటిని మనుష్యులమైన మనమే ఏర్పాటు చేసుకున్నాం. రాజ్యాలను ఏలిన రోజులు వారి కాలంలో వారికిష్టమొచ్చినట్లు ఏర్పాటు చేశారు. తల వొగ్గి మనం వాటిని అనుసరిస్తున్నాం, వెంబడిస్తున్నాం.

కాలాన్ని, సమయాన్ని పండింతులు, శాస్త్రవేత్తలు, రాజులు విభజించటానికి మూలం మాత్రం దేవుడు ఏర్పాడు చేసిందే! "దేవుడు – పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశ విశాల మందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండు గాకనియు .... పలికెను" *(ఆది 1:14,15).*

**క్యాలండర్ పుట్టుక :** వందల వేల సం॥రాల చరిత్ర కలిగి పేరెన్నికకన్న సంభవాలు, సంచలనాలు, సంఘటనాలు చెప్పుకోవలసి వస్తే అవన్నీ మధ్యప్రాచ్యం నుండి వచ్చినవే! అలాగే క్యాలెండర్ కూడా ఆ దిక్కు నుండే ప్రారంభమైనదని చరిత్ర వాస్తవాలు చెప్తున్నాయి. క్యాలెండర్ అంటే మూల అర్థం అంగడి అప్పుల పట్టి. అంటే దుకాణంలోని వ్యాపారి సరుకుల అప్పులు వ్రాసుకునే ఛీటి అని దీని భావం. అక్కడ నుండి దిన ఘడియల పంచంగముగా రూపాంతరం చెందింది మన క్యాలెండర్. ఇదంతా ఇటీవల జరిగేందేమి కాదు. మన ప్రభువైన క్రీస్తు పుట్టుక ముందే దీని అనుకరణ ఉంది. క్రీ.పూ. రోమా సామ్రాజ్యాన్ని పాలించే రోములస్ అనే చక్రవర్తి కాలంలో ఏడాదికి 304 రోజులుగా, వీటిని 10 నెలలుగా విభజించారని చరిత్ర చెపుతుంది. అప్పట్లో మార్చిలో మెదటి నెల ప్రారంభమయ్యేంది. ఆ తర్వాత క్రీ.పూ. 7వ శతాబ్ధంలో పాంపిలియస్ అనే చక్రవర్తి ఏడాదికి 354 రోజులుగా, 12 నెలలుగా విభజించాడట. క్రీ.పూ. 153వ సం॥లో ఏడాది ప్రారంభాన్ని మార్చి నుండి జనవరికి మార్చాడట. అయితే చంద్రుడి గమనం, సూర్యుడి గమనం ప్రకారం చూస్తే ఏడాదికి రోజుల లెక్కలో తేడాలుండేవి. ఈ గందరగోళాన్ని సవరించడానికి రోమన్ చక్రవర్తి జూలియస్ సీజర్ క్రీ.పూ. 46వ సం॥లో ఐగుప్తు వెళ్ళి అక్కడ వారు ఏడాదిని విభజించిన విధానాన్ని తెలుసుకుని వచ్చి సం॥రానికి 365.25 రోజులుగా లెక్క గట్టి కొన్ని నెలలకు 31 రోజులు వచ్చేట్లు మరికొన్ని నెలలకు 30 రోజులు వచ్చేట్లు విభజించి దానిని రోమ్‌లో అమలు చేశాడు. ఇలాగు విభజించినా పావు(1/4) రోజు మిగిలిపోయింది. దాన్ని నాలుగేళ్ళకోసారి ఫిబ్రవరికి కలపాలను కున్నారు. అదే లీపు సంవత్సరాన్న మాట! ఈ ప్రకారం క్రీ.శ. 8వ సం॥ము వరకు జరిగింది. క్రీ.శ. 567లో తిరిగి క్రొత్త సంవత్సరాన్ని మార్చికు మార్చారట. 1582లో మరల జనవరికి మార్చబడింది. అప్పటి నుండి ఇప్పటి వరకు మనం అనుసరిస్తున్నదే ఈ క్యాలెండర్!

సంవత్సరం మారుతున్నపుడు గోడకు తగిలించిన పాత క్యాలెండర్ తీసి కొత్త క్యాలెండర్ సులువుగా తగిలించేస్తాం! కాని సంవత్సరాల తరబడి ఎన్నో చేర్పులు, మార్పులు, సవరణలు చేయబడుతూ వచ్చింది మనం పాటిస్తున్న కాల విభజన.

**విభజన :** ఈజిప్షియన్లు సుమేరియన్లు సూర్యుని ప్రత్యక్ష దైవంగా కొలిచి సూర్య గమనమును బట్టి సం॥లు, నెలలు, వారములు విభజించి అనుసరించారు. రోమన్లు తమ చక్రవర్తులనే దైవాంశసంభూతులుగా ఆరాధించేవారు. కాబట్టి వారి పేర్ల మీదుగానే నెలలను లెక్కించారు. మాసము అనగా లెక్కించుట అని అర్థము. దీని మీదుగా మెన్సెమ్, మెన్త్, ఇంగ్లీషులోని మంత్ అను శబ్ధములు రూపొందాయి. రోమన్ చక్రవర్తులు జూలియస్ సీజర్ పేరిట 'జూలై నెల" అగస్టస్ సీజర్ పేరిట 'అగస్టు' నెల. ఆక్టేవియస్ సీజర్ పేరిట 'అక్టోబర్' నెలల పేర్లు యేర్పడినట్లు చరిత్ర చెబుతుంది.

ప్రాచీన దక్షిణ అమెరికాలోని మాయా ప్రజలు సంవత్సర కాలమానాన్ని 365 రోజులుగా, 18 నెలలుగా, నెలకు 20 రోజులుగా లెక్కించారట. దీనిలో 5 రోజులను అశుభ దినాలుగా పరిగణించేవారు. మెక్సికోలోని అజిటెక్స్ జాతీయులు సంవత్సరానికి 265 రోజులను లెక్కించేవారట. ఇదంతా జరిగిపోయిన చరిత్ర.

ఇప్పుడు మనం జనవరిని నూతన సం॥పు నెలగాను జనవరి 1వ తేదిని మొదటి దినముగాను అనుసరిస్తున్నాము. అయితే ప్రపంచంలోని దేశాలన్నీ లేక మన దేశంలోని రాష్ట్రాలన్నీ జనవరి

1నే నూతన దినముగా పరిగణిస్తున్నారా అనేదే మన ప్రశ్న!

ఆంగ్ల సంవత్సరాది - జనవరి 1న

యూదుల సంవత్సరాది - ఏప్రిల్ లో

మహమ్మదీయులకు - డిసెంబర్‌లో (మొహరమ్)

ఇరాక్ దేశ సంవత్సరాది - డిసెంబర్‌లో

ఈజిప్ట్ దేశ సంవత్సరాది - ఆగస్టులో

**మన దేశంలో**

ఆంధ్ర రాష్ట్రానికి - మార్చిలో (ఉగాది)

మహా రాష్ట్రకు - మార్చిలో (గిడిపడ్వ)

కేరళకు - ఏప్రిల్‌లో (విషు)

పంజాబ్‌కు - ఏప్రిల్‌లో (వైశాఖి)

బెంగాల్‌కు - ఏప్రిల్‌లో (పొహెల బోయ్‌షెక్)

తమిళనాడుకు - ఏప్రిల్‌లో (పుతండు)

సింధీయులకు - మార్చి (ఛేటి చ్ంద్)

మలేషీయులకు - విషు

ఇదంతా వారి వారి పంచాగాన్ని బట్టి, సూర్యా చంద్ర గ్రహాల గమనాన్ని బట్టి, వారికిష్ట మొచ్చి నట్లు వ్రాసుకొని వారు అనుసరిస్తూ పాటించే సంవత్సరాది పద్ధతులు.


బైబిలులోని యూదుల కాలమానం మాత్రం ఇప్పుడు మనం అనుసరించేది కాదు. వీళ్ళంతా ధర్మశాస్త్ర పద్ధతి చొప్పున పాటిస్తారు. మనకు 24 గంటలు ఒక రోజైతే వారికి 12 గంటలే ఒక రోజు. పగలు ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకే ఒక రోజు. రాత్రులను ప్రత్యేకంగా గుర్తిస్తారు. అందుకే బైబిలులో దివారాత్రములని, 40 రాత్రింబవళ్ళు అని ఇలాగు పగలును రాత్రిని వేరువేరుగా చూస్తూ పగలును మాత్రమే రోజుకు భావిస్తారు. యేసు ప్రభువు 3 దినాలు సమాధిలో లేదు కదా అనే చాలా మంది వాదనకు ఇదే జవాబు!

దీనినంతటిని బట్టి నేడు మనం పాటిస్తున్న కాలమాన పట్టిక (క్యాలెండర్) మనుష్యులచే ఏర్పాటు చేయబడినదే! మనలో అనేకులు యేసుక్రీస్తు డిసెంబర్ 25నే పుట్టాడని ఆధారమేంటని ఆయన జన్మదిన చేయకుండా నూతన సం॥ర ఆరాధనను జరిగించుట ఎంతవరకు సబబు? వారు చేస్తుంది మరో కోణంలో ఆలోచిస్తే యేసు పుట్టలేదనే సంగతిని బలపరుస్తున్నట్లుంటుంది! నా అభిప్రాయానికైతే మనుష్యులు పెట్టిన నూతన సం॥ము కంటే క్రీస్తు జన్మదినాన్ని ఆరాధించడం మంచిది అది దేవుడు సంతోషించే సంగతి!

వర్షాకాలం వర్షం పడాలని, ఎండా కాలం ఎండలు ఉండాలని, శీతాకాలం మంచు కురవాలని దేవాది దేవుడైన మన ప్రభువు ఆదేశం! ఆదిలో ఒకే ఒక్కసారి ఆయన ఆజ్ఞ ఇచ్చి వదిలేసియున్నాడేమో అదే ప్రకారం తు.చ. తప్పకుండా సృష్టి దేవుని ఆజ్ఞకు లోబడి కొనసాగుతూ ఉంది. 'కలుగును గాక' అంటే కలిగిన సృష్టి దేవుని మాటకు చక్కగా విధేయతచూపుతుంటే ఆయన చేతి సృష్టియైన మనమే ఆయన మాట వినుటలేదు.

"ఆయన కాలములను సమయములను మార్చువాడై యున్నాడు" *(దాని 2:21).*

# స్వస్థత శాలలో క్రీస్తు మహిమలు





నేను 5వ నెల గర్భవతిగా ఉన్నప్పుడు పొంగుచూపింది. స్వస్థత శాలకు రాగా పొంగు తగ్గింది. అలాగే 7వ నెలలో స్కానింగ్ తీయాలని చెప్పారు. కానీ స్కానింగ్‌లో కూడా ఏ విధమైన సమస్యలేకుండా ఆరోగ్యంగా దేవుడు ఉంచారు. అన్నవదినములతో ప్రార్థన చేయగా ఒక పాప ను నేను అడిగితే దేవుడు ఇద్దరు పాపలను ఒకే కాన్పులో అనుగ్రహించారు. దేవుని వందనములు.

**– పి. పద్మ**, తాడేపల్లి గూడెం



నేను ఉపాధి నిమిత్తం మలేసియా దేశం వెళ్లాను. నేను తిరిగి మరలా వచ్చేటప్పుడు నా పాస్ పోర్టు పోయినది. నేను యిక ఆ దేశం నుండి ఇండియాకు తిరిగి రాలేవనని అనుకొన్నాను. అన్న వదినమ్మలతో ప్రార్థన చేయించగా మలేసియ నుండి క్షేమంగా ఇండియాకు తిరిగి వచ్చాను. అలాగే నా కుటుంబలో ఉన్న సమస్యలన్నిటికి దేవుడు పరిష్కారం చూపారు. అలాగే ప్రార్థనకు రాని నా భర్త కూడా ప్రార్థనలో పాలు పంచుకొంటున్నారు. నా సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిన దేవునికి వందనాలు. మా కోసం ప్రార్థించిన అన్న, వదినమ్మలకు వందనాలు.

**– బయ్యే సుజాత**, తాడేపల్లి గూడెం



నేను మొట్ట మొదట సారిగా నాకు కలిగిన వ్యక్తి గత సమస్య వల్ల ఎంతో వేదనతో కుంచనపల్లి స్వస్థత శాలకు వచ్చి దేవునిని ప్రార్థించగా అద్భుతంగా దేవుడు నన్ను స్వస్థపరిచారు. స్వస్థపరచిన దేవునికి వందనాలు.

**– షారోను రోజా**, చాగల్లు




నాకు ముందుగా పాప పుట్టింది. కానీ కుంచనపల్లి శాలకు వచ్చి ప్రార్థనలో పాల్గొని ఒక బాబు పుట్టాలని ప్రార్థన చేయించుకోగా దేవుడు ఒక మగ బిడ్డను దయచేశారు. దేవునికే మహిమ కలుగును గాక!

**– టి. లక్ష్మీ కుమారి**, బల్లిపాడు



నేను సుమారు 2 సం॥ల నుండి అధిక రక్త స్రావముతో బాధపడుచున్నాను. హాస్పిటల్‌కి వెళ్లి పరీక్ష చేయించుకోగా రక్తం ఎక్కించి, ఆపరేషన్ చెయ్యాలి అని చెప్పారు. ఎంతో బాధతో ఉండగా, కుంచనపల్లి శాలకు వెళితే వ్యాధినయం అవుతుందని కొంత మంది చెప్పగా, శాలకు వచ్చి రవికుమార్ అన్నతో ప్రార్థన చేయించుకోగా అద్భుత రీతిలో దేవుడు నన్ను ముట్టి స్వస్థపరచారు. స్వస్థత నిచ్చిన దేవునికి ప్రార్థించిన అన్నకు వందనాలు.

**– పాలకొల్లు భాగ్యలక్ష్మి**, నిడదవోలు



మా అమ్మాయికి పెళ్లి అయ్యి 11 సం॥లు గడిచింది. కానీ పిల్లలు పుట్టలేదు. కుంచనపల్లి శాలకు వచ్చి మా అమ్మాయికి పిల్లలు పుట్టాలని దేవునిని మ్రొక్కుకున్నాను. ఆశ్చర్యకరంగా దేవుడు మా అమ్మాయికి బాబు పుట్టాడు. బాబుకి ఇప్పుడు 5 నెలలు దేవునికి స్తోత్రాలు.

**– అణువుల నాగలక్ష్మి**, తాడేపల్లి గూడెం



నేను గర్భవతిగా ఉండగా స్వస్థత శాలకు వచ్చి ఒక బాబు కావాలని అన్నతో ప్రార్థన చేయించుకోగా దేవుడు ఇద్దరు కుమారులను దయచేసారు. దేవుడిచ్చిన బహుమానాన్ని బట్టి దేవునికి వందనాలు.

**– ఎన్నా భాగ్యతల్లి**, ఉమా మహేశ్వరం



నేను గత 6 సం॥ల నుండి దేవుని సన్నిధికి వస్తున్నాను. నాకున్న స్థలం అమ్ముడవ్వాలని దేవుని ప్రార్థిస్తు వస్తున్నాను. కానీ దేవుడు ఎప్పటి నుండో అమ్మకుండా ఆ స్థలాన్ని అమ్మడానికి దేవుడు కృప చూపించారు. అందులో కొంత భాగం దేవునికి కానుకగా యివ్వడానికి ప్రభువు చూడడం తెరిచినందుకు దేవునికి వందనాలు.

**– దుక్కా వెంకటేశ్వరరావు**, తాడేపల్లి గూడెం

నాకు పెళ్లి అయ్యి 6 సం॥లు గడచిన పిల్లలు కలుగ లేదు. కుంచన పల్లి స్వస్థత శాలకు వచ్చి అన్న వదినలతో ప్రార్థన చేయించుకోగా అద్భుత రీతిలో దేవుడు నా గర్భం తెరిచిన దేవాది దేవునికి వందనాలు. అన్న వదినమ్మలకు నా ప్రత్యేక వందనాలు.

**– సరోజిని, తేతలి**







మా అబ్బాయికి తెల్లవారు జామున అనుకోకుండా నొప్పితో ఏడవడం మొదలు పెట్టాడు. వెంటనే కంగారు పడి డాక్టర్‌కి ఫోన్ చేశాము. ఇది 24 గంటల నొప్పి ఏమో అని అనడంతోనే మేము వెంటనే తైలంతో దేవునిని ప్రార్థించగా దేవుడు ఆశ్చర్యకరంగా నొప్పిని తీసివేసి సంపూర్ణ స్వస్థత మా బాబుకి దయ చేశారు. స్వస్థత నిచ్చిన దేవునికి వందనాలు.

**– జి. సూర్యలత**

నా పేరు కళ్యాణి జయప్రసాద్. రవి అన్నగారు ప్రసంగించేటప్పుడు ఎవరైతే కారు కావాలని కోరుకుంటున్నారో చేతులు పైకెత్తి ప్రార్థనలో పాల్గొనండి అనగా నేను, నా భర్త యిద్దరు కలసి ఆ ప్రార్థనలో అన్నతో పాటు ఏకీభవించగా, ఆశ్చర్యరీతిలో దేవుడు మాకు ఒక క్రొత్త కారును దయచేశారు. ఇందును బట్టి దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాము. ప్రార్థించి దైవజనులకు వందనాలు.

**– ఎమ్. కళ్యాణి, తాడేపల్లి గూడెం**






నా కాళ్ళు బాగా పగిలి పోయి చాలా బాధపడుతూ నడవలేకపోయేవాడిని. స్వస్థత శాలకు వచ్చి అన్నతో ప్రార్థన చేయించుకోగా నా కాళ్ల పగుళ్ళు తగ్గి, సంపూర్ణ విడుదల నొప్పి నుండి స్వస్థత అనుగ్రహించిన దేవునికి వందనాలు. ప్రార్థించిన అన్న వదినలకు వందనాలు.

**– బి. శేఖర్**

మా బాబు మూడు అంతస్తుల బిల్డింగ్ మీద నుండి పడిపోయాడు కానీ చిన్న దెబ్బకూడా తగలకుండా దేవుడు కాచి కాపాడారు. తరువాత రెండు రోజులకే మరియొక ప్రమాదం నుండి దేవుడు మా బాబును క్షేమంగా కాపాడినారు. ఈ రెండు ప్రమాదాల నుండి మా బాబును క్షేమంగా ఉంచినందుకు దేవునికి వందనాలు.

**– అన్నామణి, తాడేపల్లి గూడెం**





నేను గత 3 సం॥లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉన్నాను. నా రెండు కిడ్నీలు చెడిపోయినవి. మందులు వాడమన్నారు డాక్టర్లు ఇంతలో గుండె నొప్పితో హాస్పిటల్‌లో చేరాలని అనుకొన్నాం. దేవుని మీద భారంతో అన్నతో ప్రార్థన చేయించుకోగా "నీకు ఏమి కాదు ధైర్యంగా ఉండమని చెప్పారు." అలాగే చనిపోతామోనని ఐ.సి.యులో పెట్టిన నాకు దేవుడు సంపూర్ణ స్వస్థత నిచ్చి గుండె నొప్పి నుండి అలాగే డయాలసిస్ లేకుండానే కిడ్నీ వ్యాధి నుండి విడుదల దయచేసినారు. స్వస్థ పరచిన దేవునికి వందనాలు. ప్రార్థించిన అన్నకు వందనాలు

**[illegible]** మందిర నిర్మాణం కొరకు కొంత కానుక యివ్వాలనే ఆశతో ఉండగా దేవుడు ఆశ్చర్యకరంగా నేను ఉన్న ఊరిలోనే నాకు ఒక ఉద్యోగం దయచేసి దేవునికి కొంత భాగం కానుకగా యివ్వడానికి దారి చూపారు. అలాగే మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాల నుండి కూడా దేవుడు విడుదల పరిచి సంపూర్ణ స్వస్థత దయచేసినారు. అన్నా వదినల ప్రార్థనలతో ప్రార్థన చేయించుకొన్న తరువాత రోజునుండే నేను ఏ సహాయం లేకుండా కాలేజికి వెళ్లడానికి దేవుడు కృప చూపించారు. స్వస్థపరిచన దేవునికి వందనాలు. ప్రార్థించిన అన్నా వదినలకు కృతజ్ఞతలు.

**– [illegible]**

నా చెయ్యి విపరీతంగా వాచి బాధతో ఉండగా ప్రార్థనా తైలం చెయ్యి మీద రాయగా వెంటనే వాపు నొప్పి తగ్గింది. దేవుడు నాకిచ్చిన స్వస్థతను బట్టి వందనాలు. అలాగే నాకు నొప్పి వేసింది. అన్నతో ప్రార్థన చేయించుకోగా వెంటనే నొప్పి నుండి దేవుడు స్వస్థత నిచ్చారు. దేవునికే మహిమ, ప్రార్థించిన అన్నయ్యకు వందనాలు.

**– మహిమ ప్రసన్నరాజు, తాడేపల్లి గూడెం**





## ఏమిటి....! మీ కష్టం?

సమస్యల వలయంలో సతమతమౌతున్నారా? వివిధ శోధనలలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నారా? దారికానరాని చిమ్మచీకటి కష్టాలలో నలిగిపోతున్నారా? అప్పుల సుడిగుండాలలో అల్లాడిపోతున్నారా? వ్యాధి బాధల చేత అలమటిస్తున్నారా? అన్నిటికి చాలిన దేవుడు మనకున్నాడు. ఆయనే మన ప్రభువైన యేసుక్రీస్తు. మీ సమస్యను మాకును తెలపండి, మీ పక్షాన మేమును బలంగా ప్రార్థించెదము. మీకు వీలు కలిగితే... ప॥గో॥ జిల్లాలోని కుంచనపల్లి గ్రామమందు ప్రతి శుక్రవారం ఉదయం 10గంటల నుండి జరుగు స్వస్థత శాలకు ఒకసారి విచ్చేయండి... మీరు చేయవలసిందల్లా మీరు ఏ తప్పిదం వల్లనైనా ఈ సమస్య సంభవించిందేమోనని గుర్తు చేసుకుని దేవుని సన్నిధిలో క్షమించమని అడగటం – లేదా నమ్మకం మాత్రం ఉంచి ఆయనను ప్రార్థించడం - ఎడిటర్

మీకు తెలుసా?

# బైబిలులో ఒకే పేరు కలిగిన అనేకులు



### అహీ
(Ahi = **సహోదరుడు**)

1. గాజు వంశస్థులలో నొక పెద్దయొక్క పేరు *(1 దిన 5:15).*
2. అషేరు వంశస్థులలో నొకడు *(1 దిన 7:34)*

### అహీటూము
(Ahitub = **దయకు తండ్రి**)

1. ఏలీ మనుమడును ఫీనెహాసుకొడుకు నైనవాడు (1 సమూ 14:13). ఇతడు సౌలు చంపిన యాజకుడగు అహీమెలెకును తండ్రి (1 సమూ 22:9).
2. దావీదు సొలొమోను రాజుల కాలములో నున్న యాజకుడగు సాదోకు యొక్క తండ్రి *(2 సమూ 8:17; 1దిన 6:7,8).*
3. పై కుటుంబంలోని మరియొక యాజకుడు. ఇతడు మరియొక అమర్యాకు కొడుకును సాదోకు అను మరియొకనికి తాతయునై యుండెను *(1దిన 6:11,12, 9:11; నెహెమ్యా 11:11).*

### అహీనోయము
(Ahinoam = **కృపకు సోదరుడు**)

1. రాజైన సౌలుయొక్క భార్య (1 సమూ 14:50).
2. దావీదు భార్యలలో నొకతె (1 సమూ 25:43; 27:3).
3. దావీదు జ్యేష్ఠపుత్రుడగు అమ్నోనుకు తల్లి (2 సమూ 3:2).

### అహీమాను
(Ahiman = **దానమునకు సోదరుడు**)

1. అనాకు అనబడిన గొప్ప యోధులలో నొకడు (సంఖ్యా 13:22).
2. దేవుని మందిరములో ద్వారపాలకుడైన యొక లేవీయుని పేరు (1దిన 9:17).

### అహీమెలెకు
(Abimelech = **రాజుకు తమ్ముడు**)

1. ప్రధాన యాజకుడగు అహీటూబు కుమారుడు (1 సమూ 22:11,12).
2. ప్రధాన యాజకుడగు అబ్యాతారు కుమారుడు. 1లోని అహీమెలెకు మనుమడు. దావీదు సభికులలోని యిద్దరు యాజకులలో నొకడు (1 సమూ 8:17).
3. దావీదు వెంబడించిన హిత్తీయుడు (1 సమూ 26:6).

### అహీమోతు
(Ahimoth = **మరణమునకు సోదరుడు**)

1. కహాతీయుల వంశములో జేరిన యొక లేవీయుడు (1 దిన 6:25).

### అహీయా
(Ahiah = **యెహోవాకు సహోదరుడు**)

1. అహీటూబు కుమారుడు. అహీమెలెకు అన్న. షిలోహులో యెహోవాకు యాజకుడు. ఏఫోదును ధరించుకొనెను (1 సమూ 14:13,18).
2. ఇతనికి బిదప ఇతని తమ్ముడగు అహీమెలెకు ప్రధాన యాజకుడాయెను (1 సమూ 21:1).
3. షిలోహు అను ఊరిలో వాసము జేయునొక ప్రవక్త (1 రాజు 14:2).
4. ఇశ్రాయేలు రాజగు బయెషా తండ్రి (1 రాజు 15:27-33).
5. యూదా వంశస్థుడైన యెరెహ్మెయేలు కుమారుడు (1 దిన 22:25).
6. దావీదు పరాక్రమశాలురలో నొకడగు పెలోనీయుడు (1 దిన 11:36).
7. దావీదు రాజు కాలమందు దేవుని మందిరపు బొక్కసమునుకాయు లేవీయుడు (1 దిన 26:20).
8. నెహెమ్యాతో గలిసి నిబంధనను ముద్రించినవాడు (నెహె 10:26).
9. గెరాతో గలిసి గెబకాపురస్థులను మహనతుకు చెరదీసికొనిపోయిన ముగ్గురిలో నొకడు (1 దిన 8:7).

### అహీయెజెరు
(Ahiezer = **సహోదరుడే సహాయము**)

1. ఇశ్రాయేలీయులు అరణ్యముందుడగా దానుగోత్ర ప్రధాని (సంఖ్యా 1:12; 2:25; 7:66-71; 10:25).
2. దావీదు సిక్లగులో దాగియుండగా అతని యొద్దకు వచ్చిన బెన్యామను గోత్రపు విలుకాండ్ర అధిపతి (1దిన 12:-13).

### అహీర
(Ahira = **కీడునకు సోదరుడు**)

1. ఇశ్రాయేలీయులు అరణ్యములో నుంటుండగా నఫ్తాలీ గోత్రపు పెద్దలలో నొకడు (సంఖ్యా 1:15; 2:99; 7:78-83; 10:27).

### అహీరాము, అహీరామీయులు
(Ahiram = **ఔన్నత్యము కలిగిన సహోదరుడు**)

1. బెన్యామీను గోత్రికులలో నొకడు. ఇతడా గోత్రములోని యొక కుటుంబమునకు పెద్దయై యుండెను (సంఖ్యా 126:29).

### అహీలూదు
(Ahilud = **పుత్రుని సహోదరుడు**)

1. దావీదు సొలొమోను అను రాజుల కాలములో దస్తావేజుల మీదనుండు యెహోషాపాతు యొక్క తండ్రి (2 సమూ 8:16; 20:24 1 రాజు 4:5; 1దిన 18:15).

క్విజ్...... క్విజ్...... క్విజ్......

# పుట్టకముందే కార్యనిర్వహణకై ఏర్పాటు చేయబడినవారు



శ్రీమతి అరుణ రవికుమార్

1. దేవుని నిత్య నిబంధనగా స్థిరపరచుటకు జన్మించినది?
2. ఒకరు దేవుని ప్రేమకు, మరొకరు దేవుని ద్వేషానికి పుట్టినవారెవరు?
3. అణగద్రొక్కుతున్న పిలిష్తీయుల నుండి ఇశ్రాయేలీయులను రక్షించుటకు ప్రత్యేకముగా పుట్టినవాడు?
4. యోహాను ప్రతిష్ఠితుడుగా జన్మించినవాడు?
5. పిండముగా ఉండగానే దేవునిచేత చూడబడి జీవిత దినములన్నియు దేవుని గ్రంథంలో లిఖింపబడిన వ్యక్తి, ఇశ్రాయేలీయులను పరిపాలించుటకు?
6. బబులోనులో, పర్షియాలో శేషముగా మిగిలియున్న యూదులందరికి విడుదల కలిగించుటకు అభిషేకింపబడినవాడు?
7. రాజైన యాకోబు అన్య దేవత బలిపీఠమును నాశనము చేయుటకు పుట్టినవాడు?
8. జనములకు ప్రవక్తగా నియమింపబడుటకు ప్రతిష్ఠించబడెను?
9. ప్రభువైన క్రీస్తుకు మార్గము సరాళముగా చేయువానిగా అభిషేకించును?
10. అన్యులకు సువార్త ప్రకటించుటకు అభిషేంచబడినది ఎవరు?


జవాబులు వచ్చే సంచికలో

పైనున్న ప్రశ్నలకు సరియైన జవాబులు వీలైతే వాటి రిఫరెన్సులతో సహా వ్రాసి పంపినవారికి మేలుకొలుపు స్వరం పరిచర్య నుండి ఒక చిన్న బహుమతి ప్రధానం చేయబడుతుంది మరియు విజేతల పేర్లు తదుపరి వచ్చే సంచికలో ప్రచురించబడతాయి. మీ సమాధానములు సాధ్యమైనంత త్వరగా పంపించేందుకు ప్రయత్నించండి.

## ( జూలై - ఆగస్టు 2011) బైబిలు పాతనిబంధన స్త్రీలు క్విజ్ జవాబులు


1. అబీగయీలు (1 సమూ 25:42)
2. దెబోరా (న్యాయా 4:5)
3. అతల్యా (2రాజు 8:26)
4. దీనా (ఆది 34 :1,2)
5. ఏస్తేరు (ఎస్తేరు 2:7)
6. గోమెరు (హోషేయ 1:3)
7. హాగరు (ఆది 16:13)
8. హన్నా (1సమూ 1:12)
9. హుల్దా (2రాజు 22:14)
10. యాయేలు (న్యాయా 4:21; 5:24)
11. యెజెబెలు (1రాజు 16:30,31,33)
12. యోకెబెదు (నిర్గమ 6:20)















సిద్ధముగా వున్న

# డా॥ రవికుమార్, శ్రీమతి అరుణ గార్ల

## టి.వి. ప్రసంగముల VCD లు మరియు నిత్య స్తోత్రములు, పాటల పుస్తకములు

**1. బంధకముల నుండి విడుదల**
**2. క్రీస్తుకు కలిగిన సంపూర్ణత**
**3. ఆధారం నీవే**
**4. దేవుని ఆజ్ఞ**
**5. యేసయ్య పాదాలు**
**6. భయపడకుడి**
**7. ఆసా**
**8. నిన్ను నీవే చూచుకో**
**9. నీతిమంతుని వస్త్రం**
**10. మన మాట**
**11. యెహోవాను స్తుతించుడి**
**12. దేవుని తోడు**
**13. దేవుని చిత్తం**
**14. వీని కన్నులు తెరువుము**
**15. అపవాదిని ఎదిరించుడి**
**16. ప్రభు ఉన్న ఇంటిలో**
**17. గురి యొద్దకే**
**18. యేసు మాటలో**
**19. సర్వశక్తిగల దేవుడు**
**20. ఆకాశమందున్న దేవుడు**

1. దేవునియందు భయభక్తులు
2. యెఫ్తా
3. రెహబాము
4. పావురము
5. ప్రార్ధన - 1
6. ప్రార్ధన - 2
7. వసంతకాలం
8. ఐక్యత
9. అబ్రహాము ఆశీర్వాదాలు
10. ఆదర్శ కుటుంబం
11. కృప
12. యాకోబు మందిర ప్రయాణం
13. ఎఫత్రా
14. నిబంధన పూర్వక ఆశీర్వాదాలు
15. ఇస్సాకు బావులు
16. నిజమైన స్నేహం
17. ఆసాపు ఆవేదన
18. విశ్వాసము, ప్రార్ధన, నిరీక్షణ
19. నిజమైన జ్ఞానులు (క్రిస్మస్ సందేశం)
20. క్రీస్తు నాలో పుట్టెను(క్రిస్మస్ సందేశం)
21. నూతన వత్సర తీర్మానాలు
22. సద్గుణం
23. ఏడు ఆశీర్వాదాలు
24. ఇస్సాకు మందిర ప్రయాణం
25. నా గిన్నె నిండి పొర్లుచున్నది
26. నాటబడిన చెట్టు
27. దేవుడు ప్రార్ధన వినడా?
28. యోసేపు ప్రయాణం
29. సిలువ మాటలు (గుడ్‌ఫ్రైడే)
30. యేసు పునరుత్థానం(ఈస్టర్)
31. ఆరోగ్య రహస్యం
32. హేమాను ప్రార్ధన
33. జ్ఞానము
34. ఆశానిగ్రహము
35. దయాహృదయం
36. స్వస్థత
37. యోనా
38. ధేమా
39. శ్రమ నీ మేలుకే
40. సాతాను కట్లు
41. తగ్గింపులో హెచ్చింపు
42. అప్పలు తిప్పలు
43. క్రైస్తవ ప్రవర్తన
44. కీడు మేలుకే
45. తుఫానులో అద్భుతం
46. నక్షత్రం
47. తప్పిపోయిన కుమారులు
48. ధనవంతుడైన అబ్రహాము

ఒక్కొక్క వి.సి.డి. వెల రూ. *50/-* కావలసిన వారు మా అడ్రస్‌కు సంప్రదించి పొందవచ్చును